వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

బుధవారం 25.11.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి



విలేకర్లు కావలెను



సీనియర్ జర్నలిస్ట్ మానసాని కృష్ణారెడ్డి సంపాదకత్వంలో
వెలువడుతున్న అశేష పాఠకాదరణ ఉన్న

వాస్తవం డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా

janodaya జనోదయ

తెలుగు దినపత్రికలకు

విలేకర్లు కావలెను.

సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణారెడ్డి
సంపాదకత్వంలో

9618616110, 8074124190

తెలంగాణ ఇమేజ్‌ని పెంచేందుకే గ్లోబల్ సమ్మిట్

రాష్ట్రంలో పారిశ్రామిక అవకాశాలను చాటేలా ఏర్పాట్లు

కాంప్రహెన్సివ్ ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్‌ను ప్రతిబింబించేలా ఎక్స్‌పో జోన్లు..

'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026' పై సమీక్షలో మంత్రి శ్రీధర్ బాబు

వాస్తవం : హైదరాబాద్, నవంబర్ 24:

పెట్టుబడుదారులు, పారిశ్రామికవేత్తలకు తెలంగాణలో వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలను పరిచయం చేసేలా 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026' ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు, పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతి, 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యాలు, భవిష్యత్తు ప్రణాళికలపై జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు. డిసెంబరు 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026' ఏర్పాట్లను మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో మరింత ఇనుమడింపజేసేందుకు ఈ గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించి ఇక్కడి యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఇందుకు గ్లోబల్ సమ్మిట్‌ను ఒక కీలక వేదికగా వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. అందుకు అనుగుణంగా సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులను ఆకట్టుకునేలా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా నిర్దిష్ట కార్యాచరణతో ముందుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్, హాస్పిటాలిటీ, కనెక్టివిటీ, ట్రాన్స్ పోర్ట్, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్, అత్యవసర వైద్య సేవలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆతిథ్యం అందించాలని సూచించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న కాంప్రహెన్సివ్ ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్, టాలెంట్ పూల్, స్కిల్ డెవలప్‌మెంట్ సామర్థ్యాన్ని ప్రతిబింబించేలా ఎక్స్‌పో జోన్లను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలని చెప్పారు. ముఖ్యంగా..ఐటీ, ఫార్మా, డిఫెన్స్, ఏరోస్పేస్ తదితర కీలక రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.



వైభవ్ సూర్యవంశీ విధ్వంసం

28 బంతుల్లో సెంచరీ.. 52 బంతుల్లో డబుల్ సెంచరీ

భారత క్రికెట్ జట్టు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ లిస్ట్-ఎ క్రికెట్‌లో సంచలనం సృష్టించాడు. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ వన్డే టోర్నీలో భాగంగా యూఏ ఈతో జరిగిన మ్యాచ్‌లో 28 బంతుల్లోనే శతకం సాధించాడు. లిస్ట్-ఏ క్రికెట్ లో ఇదే అత్యంత వేగవంతమైన సెంచరీ. గతంలో జేక్ ఫ్రేజర్ ఆస్ట్రేలియా దేశవాళీ క్రికెట్‌లో 29 బంతుల్లో సెంచరీ చేశారు. ఆ రికార్డును తాజాగా వైభవ్ బ్రేక్ చేశాడు.మొత్తం 250 పరుగుల లక్ష్య ఛేదన కోసం బరిలో దిగిన భారత-ఎ జట్టు వైభవ్ సూర్యవంశీ విధ్వంసంతో కేవలం 14.2 ఓవర్లలోనే మ్యాచ్ ముగించింది. సూర్యవంశీ ముందుగా 16 బంతుల్లోనే తన అర్ధ సెంచరీ పూర్తిచేశాడు. ఆ తర్వాత 28 బంతుల్లో సెంచరీని మార్క్ దాటాడు. అలానే 40 బంతుల్లో 150 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఇక 52 బంతుల్లో డబుల్ సెంచరీ పూర్తిచేశాడు. మొత్తానికి వైభవ్ యూఏఈ బౌలర్లకు చుక్కలు చూపించాడు.వైభవ్ మొత్తం 53 బంతుల్లో 204 పరుగులు చేశాడు. అందులో 196 పరుగులు బౌండరీల ద్వారానే రాబట్టాడు. కేవలం 8 పరుగులు మాత్రమే సింగిల్స్ రూపంలో వచ్చాయి. అయితే డబుల్ సెంచరీ తర్వాత తొలి బంతికే వైభవ్ ఔటయ్యాడు. భారత్ సెమీ-ఫైనల్స్‌లో తమ స్థానాన్ని ఖరారు చేసుకోవడానికి భారీ తేడాతో గెలువాలని వేగంగా ఆడింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన యూఏఈ.. 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. హర్‌ప్రీత్ సింగ్ భాటియా 144 బంతుల్లో 130 పరుగులతో రాణించాడు. భారత బౌలర్లలో అర్షద్ ఖాన్ నాలుగు వికెట్లు సాధించాడు.

శ్రీకృష్ణ సదర్ ఉత్సవ సభను విజయవంతం చేయాలి

వాస్తవం : మాడుగులపల్లి: మండల పరిధిలోని గండ్ర వాణిగూడెం గ్రామం పంచాయతీ ఆవరణలో గండ్రవాణి గూడెం సర్పంచ్ సర్పంచ్ బొబ్బలి కావ్య శ్రీనివాస్ యా దవ్ మరియు దాచారం సర్పంచ్ బెల్లి జానయ్య యా దవ్‌తో కలసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఊరి బండి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 28న జరిగే శ్రీ కృష్ణ సదర్ ఉత్సవానికి మండల వ్యాప్తంగా ఉన్న యాదవులు అధిక సంఖ్యలో హాజరై విజ యవంతం చేయాలని కోరారు. మిర్యాలగూడ పట్టణం లో మొట్టమొదటిసారిగా గంగుల అంజలి యాదవ్ ఆ ధ్వర్యంలో శ్రీకృష్ణ సదర్ ఉత్సవం జరుగుతుందని ఈ ఉత్సాహం కేవలం పండగ మాత్రమే కాదని యాదవ సోదరుల సాంస్కృతికి, సాంప్రదాయానికి,ఐక్యతకు, ఆత్మ గౌరవానికి ప్రతికగా నిలుస్తుందని అన్నారు. యాదవుల సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని ఈ సందర్భంగా తెలియజే శారు. శ్రీకృష్ణ సదర్ ఉత్సవము యాదవుల సంప్రదాయా లు సంస్కృతిని భావితరాలకు పరిచయం చేసేలా ఉత్స



వంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో గండ్రవాణి గూడెం గ్రామ సర్పంచ్ బొబ్బలి కావ్య శ్రీనివాస్ యాదవ్, దాచారం సర్పంచ్ బెల్లి జానయ్య యాదవ్, మండల యాదవ సం ఘం అధ్యక్షులు ఊరి బండి సైదులు యాదవ్, తోపుచర్ల గొర్రెల పెంపకం దారుల అధ్యక్షులు నన్నే బోయిన లిం గయ్య యాదవ్,బొబ్బలి హనుమంతు యాదవ్, మండల దుర్గయ్య యాదవ్, చిరంజీవి యాదవ్,బొబ్బలి నరేష్ యాదవ్,బొబ్బలి బిక్షం యాదవ్,రేఖ శివశంకర్ యాదవ్, నూకల సైదులు యాదవ్,బొబ్బలి సాలయ్య, ఆవుల వెం కన్న యాదవ్, కొంపసాటి యాదయ్య,శంకర్ యాదవ్, రేఖ సోమేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని టెంట్ హౌస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పంజా శ్రీనివాస్ విజయం

13 ఓట్ల మెజారిటీతో ఘన విజయం

వాస్తవం : గోదావరిఖని

స్థానిక గోదావరిఖని టెంట్ హౌస్ అసోసియేషన్ నూత న అధ్యక్షుడిగా పంజా శ్రీనివాస్ ఎన్నికయ్యారు మం గళవారం స్థానిక టెంట్ హౌస్ అసోసియేషన్ కార్యాల యంలో ఎన్నికల కన్వీనర్ ఎం డి అంకుష్ కో-కన్వీనర్ ముష్క చంద్ర మొగిలి ఆధ్వర్యంలో అధ్యక్ష పదవికి ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పంజా శ్రీనివాస్, జనగామ సంపత్ పోటీ పడగా మొత్తం 67 ఓట్లకు గాను 59 ఓట్లు పోలయ్యాయి ఇందులో పంజా శ్రీనివాస్‌కు 36 ఓట్లు, జనగామ సంపత్‌కు 23 ఓట్లు లభించాయి దీంతో 13 ఓట్ల మెజారిటీతో పంజా శ్రీనివాస్ విజయం సాధించినట్లు ఎన్నికల కన్వీనర్ ఎం డి అంకుష్, కో-కన్వీనర్ ముష్క చంద్ర మొగిలి అధికా రికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన అధ్య క్షుడు పంజా శ్రీనివాస్ మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు అసో సియేషన్ అభివృద్ధికి టెంట్ హౌస్ యజమానుల సం



క్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.తన విజ యానికి సహకరించిన వేరుకొండ కోటేష్ గౌడ్ మొగు లోజు క్రిష్టమాచారి గాజంగి సంపత్ పోచంపల్లి సదా నందం ఎనగంటి రాములు ఎండి మునీరుద్దీన్ ముని గంటి చేరాలు నాగుల శ్రీనివాస్ మేకల రాయమల్లు కా సర్ల సంపత్ మడిపల్లి దశరథం బాలసాని సతీష్, అం బాల మధుకర్ కన్నూరి సతీష్‌లకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

ఆడబిడ్డ పెళ్లికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

అందించిన అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆంగోత్ రవి కుమార్ నాయక్

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామా నికి చెందిన క్రీస్తు శేషులు బోరే మల్లయ్య కుమార్తె బోరే శ్వేత వివాహానికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ ఆదే శాల మేరకు ట్రస్ట్ గౌరవ సలహాదారులు ఆంగోత్ శ్రీని వాస్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ గౌరవ సలహాదా రులు ఆంగోత్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొద్ది సంవ త్సరాల నుండి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ వారి మిత్ర బృందం అంతర్గాం మండలమే కా కుండా ఉమ్మడి రామగుండంలో కూడా ఎవరికి ఏ ఆపద వచ్చినా వారికి మేమున్నామంటూ వారికి తోచిన విధం గా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే ఎల్లంపల్లి గ్రామంలోని బోరే శ్వేత వివాహానికి అండగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిం



చామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ గర్ధిళ్ల సాయి కిరణ్, ట్రస్ట్ కార్యదర్శి ఎనగందుల శ్రీకాంత్, సలహాదారులు కోల ప్రణీత్ గౌడ్, శ్రావణ్, సాయి కు మార్, పవన్, నక్క రాజ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తగిలి రైతు దుర్మరణం

పందుల బారి నుంచి పంటను కాపాడేందుకు పెట్టిన విద్యుత్ తీగలతోనే రైతు ప్రాణం బలి

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పంట పొలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల తాకిడికి రేపాక రమేష్ అనే రైతు మంగళవారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు. వివరా ల్లోకి వెళితే.. బండలింగంపల్లి గ్రామానికి చెందిన వెం కట్రాంరెడ్డి పొలాన్ని అదే గ్రామానికి చెందిన మాచర్ల నర్సింలు కౌలుకు తీసుకొని వరి సాగు చేస్తున్నాడు. యా సంగి పంట కోసం నారుమడి సిద్ధం చేసుకున్నాడు. అయితే పందుల బారి నుంచి నారుమడిని కాపాడుకునేం దుకు పొలం చుట్టూ విద్యుత్ తీగలను ఏర్పాటు చేశాడు. ఈ విషయం గమనించని రమేష్ మంగళవారం ఉద యం పొలం వద్దకు వెళ్లి నారుమడి నుంచి నీటిని బయ టకు తీసే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో విద్యుత్ తీగలు తగలడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక క్కడే మృతి చెందాడు. మృతుడికి తల్లిదండ్రులు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ గౌడ్ తెలిపారు.రైతు రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని బండలింగంపల్లి సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్, కాంగ్రెస్ నాయకులు మార్పు సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ, మం డల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు దడిగల పరశురాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

విద్యుత్ షాక్ పెడితే చర్యలు తప్పవు

ఎస్సై ఎన్. రమేష్ గౌడ్ హెచ్చరిక

పంటలను పందుల బారి నుంచి కాపాడుకునేందుకు పొలాల వద్ద విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసు కుంటామని ఎల్లారెడ్డిపేట ఎస్సై ఎన్. రమేష్ గౌడ్ హెచ్చరించారు.



తక్షణమే కరువు సహాయక చర్యలను చేపట్టాలి

జిల్లా నాయకులు మెరుగు చంద్ర గౌడ్



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం, పెద్దంపేట్ గ్రామంలో అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కమిటీ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐ.కే.పి సెంట ర్లను, పంట పొలాలను ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా నాయకులు గుండేటి మల్లేశం, మేరు గు చంద్రయ్య, కొల్లూరి మల్లేశంలు క్షేత్రస్థాయిలో పర్యటించి, పత్తి,వరి తదితర పం టలను పరిశీలించారు. ఈ సందర్భంగా మేరుగు చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ ఎ ల్- నినో ప్రభావం భారతదేశంలో అధికంగా ఉంటుందని ప్రపంచ ఆరోగ్య సం స్థ(డబ్ల్యూ.హెచ్.ఓ) హెచ్చరిక చేసిన తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ముంపు ఉన్న రాష్ట్రాలలో, జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి యుద్ధ ప్రా తిపాదికన కరువు సహాయక చర్యలను చేపట్టాలని, అలాగే పెద్దపల్లి జిల్లాను కరు వు ప్రాంతంగా ప్రకటించి రైతు-కూలీలను, అనారోగ్యానికి గురైన పేద, మధ్య తర గతి కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో అఖిల భారత కూలి సంఘం జిల్లా నాయకులు గుండేటి మల్లేశం,మేరుగు చంద్ర య్య గౌడ్,కొల్లూరు మల్లేశం, ఉప్పులేటి లింగయ్య, ఆరు ముళ్ళ దుర్గయ్య, కూర పాటి లక్ష్మీరాజం, గాదే నారాయణ, పల్లె రాములు, టీ గట్టయ్య, బి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వర కృప వృద్ధ ఆశ్రమం, తబిత ఆశ్రమంలో దుప్పట్ల పంపిణీ

సేవా కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలి

ఎన్టీపీసీ రిటైర్డ్ ఉద్యోగి మాచినేని నర్సయ్య



వాస్తవం : గోదావరిఖని

తబిత ఆశ్రమంలో ఎన్టీపీసీ రిటైర్డ్ ఉద్యోగి మాచినేని లక్ష్మి, నర్సయ్య స్విట్జర్ ల్యాండ్‌లో వున్న కూతురు మాచినేని రజిని ఆధ్వర్యంలో ఆశ్రమవాసులకు100 దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈశ్వర కృప వృద్ధ ఆశ్రమం మరియు తబిత ఆశ్రమంలోని వృద్ధులు ని రాశ్రయుల పిల్లల కు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో తన కూతురు రజని తన వంతు సాయంగా దుప్పట్లను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక కార్పొరేటర్ బాధవత్ నర్సమ్మ సారయ్య నాయక్, మాజీ కార్పొరే టర్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ.. పదవీ విరమణ పొందిన తర్వాత కూ డా సేవా దృక్పథంతో ముందుకు వచ్చి ఆశ్రమవాసులకు దుప్పట్లు పంపిణీ చేసిన మాచినేని నర్సయ్య లక్ష్మిలను ప్రత్యేకంగా అభినందించారు దాతలు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఎందరో నిరుపేదలకు ఆసరా లభిస్తుందని తెలిపారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ మాట్లాడుతూ.. ఆశ్రమ నిర్వ హణకు ఇక్కడి వారి అవసరాలకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొంటూ మాచినేని నర్సయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తూండ్ల శ్రీనివాస్ పటేల్ ఉప్పరి లక్ష్మణ్ తూండ్ల మల్లేష్, సాయి కోటి సతీష్ తదితరులు పాల్గొని ఆశ్రమవాసులకు దుప్పట్లు పంపిణీ చేశారు.బోడుప్పల్‌లో అక్రమార్కుల బరితెగింపు

రెవెన్యూ అధికారుల ఆదేశాలు బేఖాతరు

రెండు గంటల్లోనే మళ్లీ బోరు తవ్వకాలు!



వాస్తవం : మేడిపల్లి :

బోడుప్పల్‌లో అక్రమ నిర్మాణాలు, అనుమతుల్లేని పనులు యథేచ్ఛగా కొనసా గుతున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బోడుప్పల్--బొల్లిగూడెం ప్రధాన రహదారిలోని అయోధ్య నగర్ కమాన్ పక్కన ఒకవైపు అక్రమంగా షెడ్డు నిర్మిస్తుం డగా, మరోవైపు అదే ప్రాంగణంలో ఎలాంటి అనుమతులు లేకుండా బోరు తవ్వ కాలు చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఈ వ్యవహారంపై స్థాని కులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన రెవెన్యూ అధికారులు బోరు తవ్వకాలను నిలిపివేశారు. అయితే అధికారుల చర్యలు తీసుకున్న రెండు గంటల వ్యవధిలోనే తిరిగి బోరు తవ్వకాలు ప్రారంభించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.అధికారుల ఆదేశాలను సైతం ఖాతరు చేయకుండా పనులు కొనసాగిస్తుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు, అనుమతుల్లేని బోరు తవ్వకా లపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారు ల ఆదేశాలకే విలువ లేకపోతే అక్రమాలను అడ్డుకునేదెవరు? అంటూ ప్రశ్ని స్తున్నారు.

నిరీక్షించి.. నీరసించి..!

- గమ్యం చేరాలంటే గంటల తరబడి ఎదురుచూడాల్సిందే
- ఆర్టీసీ బస్సుల కోసం ప్రయాణీకుల పడిగాపులు
- రామగిరి మండల ప్రజల కష్టాలు తీరేదెప్పుడో?

వాస్తవం : రామగిరి



రామగిరి మండల ప్రజలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం నిత్య ఇబ్బందిగా మారింది. బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొనడంతో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో గమ్యస్థానాలకు చేరుకోవాలన్నా సమయానికి బస్సులు అందుబాటులో లేకపోవడంతో నిరీక్షించి నీరసించాల్సి వస్తోంది. అయినప్పటికీ ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునేవారు కరువయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి.మంథని--పెద్దపల్లి ప్రధాన రహదారిపై ఉన్న రామగిరి మండలంలోని బేగంపేట, సెంటినరీ కాలనీ, కల్వచర్ల బస్టాపుల వద్ద ప్రయాణీకులకు నిత్యం పడిగాపులు తప్పడం లేదు. మండలంలోని వివిధ గ్రామాల ఓడేడు, ముత్తారం నుంచి కరీంనగర్, పెద్దపల్లి, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులు బేగంపేట్ క్రాస్ రోడ్డు బస్టాపులపైనే ఆధారపడుతున్నారు. అయితే మంథని నుంచి బయలుదేరే ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడంతోమంథని నుండి వచ్చే ప్రయాణీకులతో కిక్కిరిసి వస్తుండటంతో మధ్యలోని బస్టాపుల వద్ద ఉన్నవారు బస్సులు ఎక్కలేని పరిస్థితి నెలకొంటోంది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు జిల్లా కేంద్రంతో పాటు గోదావరిఖనికి వెళ్లాలంటే బేగంపేట, సెంటినరీ కాలనీ బస్టాపుల వద్ద గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. మంథని బస్ డిపో నుంచి ఒకేసారి మూడు బస్సులు రావడం, ఆ తర్వాత చాలాసేపటి వరకు బస్సు లు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో అధిక చార్జీలు చెల్లించి ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది.రామగిరి మండల ప్రజలకు ఆర్టీసీ సేవలు అందని ద్రాక్షగా మారుతున్నాయని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, వృద్ధులు గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తుండగా, కొందరు అస్వస్థతకు గురవుతున్న అత్యవసర పరిస్థితులు కూడా ఉన్నాయని చెబుతున్నారు. మరోవైపు గోదావరిఖని, పెద్దపల్లి ప్రాంతాల్లోని కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సమయానికి బస్సులు అందకపోవడంతో చదువులపై ప్రభావం పడుతోంది. కొందరు విద్యార్థులు బస్సులు రాకపోవడంతో కళాశాలలకు వెళ్లకుండానే ఇంటికి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. హైదరాబాదుకు వెళ్లాలంటే గంటకు ఒక బస్సు వెళ్తేది అది కూడా ఇప్పుడు వెళ్లడం లేదు,ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేయడంతో పాటు నిర్ణీత సమయాల్లో బస్సులు నడిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు. రామగిరి మండల ప్రజల రవాణా కష్టాలకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందోనని ఎదురు చూస్తున్నారు.



బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థి బలవన్మరణం

వాస్తవం : ముధోల్



బాసర ట్రిపుల్ ఐటీలో సోమవారం రాత్రి విద్యార్థి బలవన్మరణానికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి గ్రామానికి చెందిన సంపత్ (20) విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గోదావరి వసతి గృహంలోని 206వ గదిలో ఉంటున్నాడు. సోమవారం రాత్రి భోజనానికి వెళ్లేందుకు తోటి విద్యార్థి పిలవగా తాను గదిలోనే ఉండి తినుబండారాలు తింటానని సంపత్ చెప్పాడు. కొంతసేపటి తర్వాత తిరిగి వచ్చిన స్నేహితుడు గది తలుపులు మూసి ఉండటాన్ని గమనించాడు. ఎంతసేపటికీ తలుపు తీయకపోవడంతో గట్టిగా నెట్టగా తెరుచుకున్నాయి. లోపల సంపత్ ఉరివేసుకుని కనిపించడంతో వెంటనే విశ్వ విద్యాలయ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు అతడిని భైంసా ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ముధోల్, బాసర సీఐలు ఘట నాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. విద్యార్థి మృతికి గల కారణాలు తెలియరాలేదు.

బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి సంపత్ ఆత్మహత్య మీద

అసత్య ప్రచారాలు మానుకోవాలి

ఓయు జేఏసీ అధ్యక్షులు సర్దార్ వినోద్ కుమార్

వాస్తవం : ముధోల్



బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థి చల్ల సంపత్ ఆత్మహత్య ఘటన విషాదకరం. ఈ ఘటన వెలుగులోకి రాకుండా చేస్తున్న కుట్రలు ఆపాలి. ఈ ఘటన వెనుక కారణాల మీద సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు .బెట్టింగ్ యాప్స్,ఆన్లైన్ ట్రెండింగ్ అంటూ వక్రభాష్యలు అల్లుతున్న వీసీ గోవర్ధన్ దిగజారుడు తనం దుర్మార్గం అని ఓ యూ జేఏసీ అధ్యక్షులు సర్దార్ వినోద్ కుమార్ ఆరోపించారు. నిత్యం విద్యార్థుల మరణాల మీద కట్టుకథలు అల్లడం వీసీకి అలవాటుగా మారిందని ఆరోపించారు. నిత్యం విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్న కనీసం కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేయకపో వడం శోచనీయమన్నారు .అలాగే విద్యార్థి సంపత్ ఆత్మహత్య చేసుకున్న సందర్భంలో యూనివర్సిటీలో వీసీ గోవర్ధన్, ఓ ఎస్ డి మురళిదర్శన్‌లు అందుబాటులో లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం విద్యార్థులకు ధైర్యం చెప్పే సమయం వీసీ గోవర్ధన్‌కు యూనివర్సిటీని నడపడం చేతకాకుంటే తన బాధ్యతల నుండి వైదొలగాలని హెచ్చరించారు. అలాగే చల్ల సంపత్ కుటుంబానికి కోటి రూపాయల ఏక్స్ గ్రేసియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటన పునర్వతం కాకుండా సమగ్ర విచారణ జరిపించాలనీ డిమాండ్ చేశారు.

శిథిలావస్థలో ప్రభుత్వ మీ సేవ భవనం

మరమ్మతులపై అధికారుల నిర్లక్ష్యం!

(దాసరి వెంకట్)

వాస్తవం : గోదావరిఖని

గోదావరిఖని లెనిన్ నగర్‌లో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాల్సిన మీ సేవ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంటోంది. భవనం గోడలకు అక్కడక్కడా బీటలు, పగుళ్లు ఏర్పడుతున్నప్పటికీ వాటిని సకాలంలో మరమ్మతులు చేయించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం ఎంతో మంది ప్రజలు ఈ భవనానికి వస్తుంటారు గోడలకు పగుళ్లు ఏర్పడటం వల్ల భవనం ఎప్పుడు ఏ ప్రమాదానికి గురవుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు చిన్న పాటి మరమ్మతులు చేయించకపోతే భవనం పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉం దని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబం ధిత అధికారులు వెంటనే స్పందించి భవనాన్ని పరిశీలించాలి అవసరమైన మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు స్పందించి మీ సేవ భవనానికి మరమ్మతులు చేయించి ప్రజల కు భద్రత కల్పిస్తారా? లేక ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాతే మేల్కొంటారా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.





చాలా రోజులుగా ఇదే పరిస్థితి..

స్థానికుడు సిహెచ్. మొగిలి



మీసేవ కేంద్రం భవనం గోడలకు పలుచోట్ల పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారుతున్నాయని స్థానికుడు... సిహెచ్. మొగిలి ఆవేదన వ్యక్తం చేశారు చాలా రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదని ఆయన పేర్కొన్నారు.గోడలకు పగుళ్లు ఏర్పడి ఎప్పుడు కూలిపోతాయోనన్న ఆందోళన నెలకొందని భవనంలోకి వచ్చే ప్రజలు అక్కడ పనిచేసే సిబ్బంది భద్రతపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులు మీసేవ కేంద్రం భవనాన్ని పరిశీలించి గోడల పగుళ్లకు గల కారణాలను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టాలని....సిహెచ్ మొగిలి విజ్ఞప్తి చేశారు.

ఆర్జీ-3 వర్గీస్ టెండర్ గడువు పొడిగించి

కార్మికులను ఆదుకోవాలి

ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న



వాస్తవం : రామగిరి:

ఆర్జీ-3 డివిజన్‌లో 'వర్గీస్' టెండర్ కాలపరిమితి ముగుస్తున్నందున,తక్షణమే మళ్లీ మూడేళ్ల కాలానికి టెండర్ పిలిచి 36 మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపాధి కల్పిం చాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న మంగళవారం ఆర్జీ-3 జనరల్ మేనేజర్ మధుసూదన్‌ను కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. ఆర్జీ-3ప రిధిలోని వర్గీస్ టెండర్ కింద సుమారు 36 మంది కార్మికులు పనిచేస్తూ తమ కుటుం బాలను పోషించుకుంటున్నారని తెలిపారు.ప్రస్తుతం ఈ టెండర్ కాలపరిమితి ముగిసి పోతుండటంతో కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.యాజమాన్యం వెంటనే స్పందించి ఈ టెండర్‌ను మరో మూడు సంవత్సరాలకు పిలవాలని,తద్వారా ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని జిఎంను కోరారు.ఈ కార్యక్రమంలో కార్మికులు సారయ్య, శ్యామసుం దర్, గట్టు శీను,తాటి శీను,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులను ఆదేశించారు.మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వేణుగోపాలస్వామి గరుడ సేవ ఊరేగింపులో పాల్గొన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, సీఐ ఓ. వెంకటేష్, ఎస్ఐ ఎన్. రమేష్ గౌడ్‌తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవాల ఏర్పాట్లు, భద్రతా చర్యలు సక్రమంగా నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. అనంతరం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, నిర్వహణ రికార్డులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు. నమోదైన కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.రాత్రి సమయాల్లో గ్రామాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేసి దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలను తరచూ సందర్శిస్తూ సీసీ కెమెరాల ప్రాముఖ్యత, సైబర్ నేరాలు, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ తనిఖీలో సీఐ ఓ. వెంకటేష్, ఎస్ఐ ఎన్. రమేష్ గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు



దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

వాస్తవం : బెజ్జంకి



కరీంనగర్ జిల్లా అలుగునూర్ లో ఈనెల 29న బీఆర్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవం తం చేయాలని కరీంనగర్ మాజీ ఎంపీ, ప్రణాళిక సం ఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ దీక్ష దివస్ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన పవిత్రమైన రోజన్నారు.బెజ్జంకి మండలం నుండి 3 వేల మంది తెలంగాణ వాదులను తరలించేందుకు ఏర్పాటు చేయాలన్నారు. దీక్షా దివస్‌కు ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరు కానున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీ క్షకు గుర్తుగా ఈనెల 29న కరీంనగర్ అలుగునూరు చౌరస్తా సమీపంలో నిర్వహించనున్న దీక్షా దివస్ స్ఫూర్తి మహాసభను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ బో యినపల్లి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలం గాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి ఆనాటి టీఆర్ఎస్ వ్యవస్థాపకుడు కేసీఆర్ మలి దశ తెలంగాణ ఉద్యమానికి తెరలేపారన్నారు. తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో 2009, నవంబరు 29వ తేదీన ఆమరణ దీక్షకు పిలుపునిచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదని, కొత్త పథకాలు వచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. పథకాల కంటే కరువు పరిస్థితులే కనిపిస్తున్నాయన్నారు. కేసీఆర్ నాయ కత్వంలో మరోసారి ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని, ప్రాజెక్టుల్లో నీళ్లు నిల్వ ఉండకుండా చేసి రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువును ప్రజలు గ్రహిస్తున్నా రన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు సాగాలంటే మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు బలంగా కోరుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే డా రసమయి బాల కిషన్ మాట్లాడుతూ బెజ్జంకి మండలం నుండి 3 వేల మంది హాజరు కావాలని, దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనకు 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణదీక్ష చరిత్రాత్మ కమని గుర్తుచేశారు. ఉద్యమాన్ని కీలకమలుపు తిప్పి న రోజును గుర్తుచేస్తూ ఏటా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమా వేశం , సభలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవి రామ కృష్ణ రావు, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కన గంట్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, సర్పంచ్లు బొల్లం శ్రీధర్ పెద్దన్న, తాళ్ళపెల్లి భీమయ్య, ఎర్రవెల్లి శ్రీని వాస్, రావుల రామ కృష్ణ రెడ్డి, బోయినపల్లి శ్రీనివాస్ రావు, దుంబాల రాజా మహేందర్ రెడ్డి, ఎల శేఖర్ బాబు, దీటి రాజు, దీటి బాల నర్సు, వంగల నరేశ్, ఎలుక దేవయ్య, నేరెళ్ళ రాజయ్య, కవ్వంపల్లి శ్రీనివాస్, దుమాల మహేష్, చెలుకల తిరుపతి రెడ్డి, బిగుళ్ళ దుర్గ సుదర్శన్, పొట్లపల్లి శివ కృష్ణ, కత్తి నర్సయ్య, రాగుల మహేష్, కమటం శ్రీనివాస్,ఆడుకుని వెంకటేష్, పం తంగి శ్రీనివాస్, పవ్వాడి మల్లికార్జున్, మండల శ్రీకాంత్, కనగండ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాల జోరు!

సాయి ఐశ్వర్య కాలనీలో అనుమతులకు మించి భారీ నిర్మాణం ముందుగానే ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు.?

వాస్తవం : మేడిపల్లి :



మేడిపల్లి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాల పరంపర కొనసా గుతుండటం స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ము ఖ్యంగా మేడిపల్లి డివిజన్ పరిధిలోని సాయి ఐశ్వర్య కాలనీలో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా భారీ భవ న నిర్మాణం చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. భవన నిర్మాణానికి తీసుకున్న అనుమతులను మించి అదనపు అంతస్తులు నిర్మిస్తున్న ప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థాని కులు విమర్శిస్తున్నారు.సాయి ఐశ్వర్య కాలనీలో నిబంధ నలకు విరుద్ధంగా, నిర్ణీత సెట్ బ్యాక్ పాటించకుండా అదనపు అంతస్తులతో భారీ నిర్మాణం చేపడుతున్న విష యాన్ని స్థానికులు నిర్మాణం ప్రారంభమైనప్పటి నుంచే సంబంధిత చైనా మ్యాన్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెబుతు న్నారు. అయినప్పటికీ నిర్మాణ పనులను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలిగిన సిబ్బంది పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ముందుగానే సమాచారం అందించినా నిర్మాణ పనులు నిరాటంకంగా కొనసాగుతుండం తో చైనా మ్యాన్ వ్యవహారశైలిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారా? లేక విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక మర్మమేమిటి?

ఒకవైపు అక్రమ నిర్మాణాలు శరవేగంగా కొనసాగు తుంటే, మరోవైపు సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కనీసం క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టకపో వడం, నోటీసులు జారీ చేయకపోవడంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరు ద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్నప్ప టికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్ని స్తున్నారు.ఇప్పటికైనా బోడుప్పల్ సర్కిల్ కమిషనర్, ము న్సిపల్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సాయి ఐశ్వర్య కాలనీలో జరుగుతున్న నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భవనా నికి మంజూరైన అను మతులు, నిర్మాణంలో పాటిస్తున్న నిబంధనలు, అదనంగా చేపట్టిన అంతస్తులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే పనులను తక్షణమే నిలిపివేసి, నిబంధనల ప్రకారం అక్రమ నిర్మాణాలను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేకాకుండా ఫిర్యాదులు అందినా స్పందించని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఫిర్యాదులకు విలువ లేదా? అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేది ఎవరు? అన్న ప్రశ్నలు ఇప్పుడు బోడుప్పల్ సర్కిల్లో చర్చనీయాంశంగా మారాయి.

నిజమైన లబ్ధిదారులకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి

ఎల్లారెడ్డిపేట కేసీఆర్ కాలనీలో బినామీల నివాసాలపై ఆరోపణలు ఒకరికి రెండు ఇళ్లు ఉన్నాయా? సమగ్ర విచారణ చేపట్టాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు రాములు డిమాండ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనర్హులను గుర్తించాలి

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిజమైన నిరుపేద ల బ్ధిదారులకు ఇళ్లు అందాల్సి ఉండగా, కొందరు బినా మీ ల పేర్లతో ఇళ్లను పొందుతూ, తాము నివసించకుండా ఇ తరులతో నివాసం ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు స్థా నికుల నుంచి వినిపిస్తున్నాయి.కొన్ని ఇళ్లకు తాళాలు వేసి ఉండటం, మరికొన్ని ఇళ్లలో అసలు లబ్ధిదారులు కాకుం డా ఇతరులు నివసిస్తున్నారనే ప్రచారం కలకలం రేపు తోంది. ఒకే వ్యక్తికి రెండు ఇళ్లు ఉన్నాయా? కొందరికి ఇప్పటికే సొంత ఇళ్లు, భూములు, ఆస్తులు ఉన్నప్పటికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పొందారా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని స్థాని కులు కోరుతున్నారు.అధికారులు కేవలం కాగితాలకే పరి మితం కాకుండా క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేప ట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లబ్ధిదారుల పేర్లు, వారి ఆస్తులు, సొంత ఇళ్లు, భూముల వివరాలను పరి శీలించి అర్హత లేని వారిని గుర్తించాలని కోరుతున్నారు. బినామీల ద్వారా ఇళ్లను పొందినట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిజమైన నిరుపేదలు ఇళ్ల కోసం ఎదురు చూస్తుంటే, అర్హత లేని వారు ప్రభుత్వ ఇళ్లను అనుభవి స్తున్నారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని స్థానికులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన ప్పటికీ సమస్యపై తగిన స్పందన రావడం లేదని కొం దరు బాధితులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కేసీఆర్ కాలనీలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై పూర్తిస్థాయి విచారణ జరిపి, నిజమైన నిరుపేద స్థానిక లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సంక్షిప్త సమాచారం

భీమలింగం వద్ద పోటెత్తిన భక్త జన సందోహం



వాస్తవం : వలిగొండ

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని సంగంలో మూసీలో గల భీమలింగం వద్ద పూజలు నిర్వహించడానికి భక్తులు తండోప తండాలుగా వచ్చా రు.కార్తీక మాసంలో నదీ స్నానం ఆచరించాలని భక్తుల నమ్మకం అని మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రజలు వేకువజాముననే బయలుదేరి నదీ స్నానం ఆచరించి శివ లింగం వద్దకు చేరుకొని అభిషేకలు నిర్వహించి ప్రతేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి పోలీస్ పహారా ఏర్పాటు చేశారు.

శ్రీ మత్స్యగిరి ఆలయంలో

సామూహిక వ్రతాలు



వాస్తవం : వలిగొండ

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మి నర్సింహ స్వామీ ఆలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు అత్యధికంగా సామూహిక సత్యనారాయణ వ్ర తాలు ఆచరించారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా యాగశాలద్వారాథోరణార్చన, చతు స్నా నార్చన, హోమం,పూర్ణాహుతి,శాత్తుమోర, చక్ర తీర్థం, తీర్థ ప్రసాద గోష్టి మొదలగు పూ జా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కశిరబోయిన లింగయ్య సహకారంతో భ క్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహన అధి కారి కొత్తపెల్లి వెంకటయ్య, ధర్మకర్తలు, వేద పండితులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

కల్లకల్ దత్తాత్రేయ ఆలయంలో

ప్రత్యేక పూజలు

ఘనంగా అన్నప్రసాద వితరణ



వాస్తవం : మనోహరాబాద్:

కార్తిక పౌర్ణమి సందర్భంగా మనోహరాబాద్ మండలం కల్లకల్ గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అనంతగిరి మహారాజ్ ఆశ్రమ ప్రాంగణంలో ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయం భ క్తులతో సందడిగా మారింది.మంగళవారం ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా పురం మహేశ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు,దత్తాత్రేయ స్వామి భక్తులు,ఆనందగిరి మహా రాజ్ శిష్యులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు అన్నప్రసాదం,తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల పాల్గొనడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కొత్తపె ల్లి వెంకటయ్య, ధర్మకర్తలు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



దుద్దిళ్ల మాట.. అభివృద్ధి బాట

నేడు మంథని నియోజకవర్గంలో

ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన

పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

వేలాది మంది లబ్ధిదారులకు పింఛన్లు, చెక్కుల పంపిణీ

మంథని, మహాదేవపూర్, కాటారం ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

6,868 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్లు, కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వాస్తవం : మంథని

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేడు మంథని నియోజక వర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా మంథని, మహాదేవపూర్, కాటారం ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల చెక్కులు, పింఛన్లు పంపిణీ చేయనున్నారు.

మంథనిలో పర్యటన వివరాలు:

ఉదయం 9 గంటలకు మంథని మున్సిపాలిటీ పరిధిలోని సత్యసాయి టెంపుల్ వద్ద సీఎస్ఆర్ నిధులు రూ.15 లక్షలతో రెనోవేషన్ చేసిన నూతన ప్రభుత్వ సంగీత కళాశాలను మంత్రి ప్రారంభించనున్నారు. ఉదయం 9.30 గంటలకు మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద రూ.45 కోట్లతో నిర్మించనున్న అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నిర్మాణానికి శంకుస్థాపన, భూమిపూజ నిర్వహించనున్నారు.ఉదయం 10 గంటలకు మంథని గంగాపురిలోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో మంథని మున్సిపాలిటీతో పాటు మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్, పాలకుర్తి మండలాల పరిధిలోని 2,464 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన చేయూత పింఛన్లను పంపిణీ చేయనున్నారు. అలాగే నాలుగు మండలాలకు సంబంధించి 200 కల్యాణలక్ష్మి చెక్కులు, 117 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయనున్నారు.

మహాదేవపూర్, కాటారంలో పర్యటన వివరాలు:

మధ్యాహ్నం 2 గంటలకు రూ.65 లక్షలతో నిర్మించిన మహాదేవపూర్ నూతన తహసీల్దార్ (ఎంఆర్ఓ) కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2.30 గంటలకు మహాదేవపూర్‌లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ అగ్నిమాపక కేంద్రం (ఫైర్ స్టేషన్) ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు.అనంతరం సాయంత్రం 4 గంటలకు కాటారం బీఎల్ఎం గార్డెన్స్‌లో కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, మల్హర్ రావు, పలిమెల ఐదు మండలాల పరిధిలోని 2,204 మంది లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన చేయూత పింఛన్లను పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా ఐదు మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 73 చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నారు. మంత్రి పర్యటనలో భాగంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలు జరగనున్నాయి



ఘనంగా ఉసిరి వనభోజనాలు..

సత్యనారాయణ స్వామి వ్రతాలు



వాస్తవం : రామగిరి:

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సెంటినరీ కాలనీలోని శ్రీ కోదండ రామాలయం –శ్రీ షిరిడీ సాయిబాబా మందిరం ప్రాంగణంలో ఉసిరి వనభోజనాలు,సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి రోజున ఉసిరి వృక్షం కింద వనభోజనాలు నిర్వహించడం ఎంతో పవిత్రమైన సంప్రదాయం. ఉసిరి వృక్షాన్ని శ్రీమహావిష్ణువు స్వరూపంగా భావించి పూజించడం వల్ల ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ద్వారా కుటుంబ శ్రేయస్సు,సర్వమంగళాలు కలగడంతో పాటు భక్తుల మధ్య ఐక్యత, ఆధ్యాత్మిక భావన పెంపొందుతాయి.ఆలయ పూజారి గోవర్ధనగిరి వేణు మనోహరాచార్యులు ఆధ్వర్యంలో ఉసిరి వనంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ-3 జనరల్ మేనేజర్ సుంకర మధు సూదన్ రావు,ఏఎల్పీ జనరల్ మేనేజర్ పులిపాక నాగేశ్వరరావు,సెక్యూరిటీ ఆఫీసర్ కోలా శ్రీనివాస్,ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ ఎం.ఆర్.సి. రెడ్డి,పన్నూరు సర్పంచ్ చిందం మహేష్ హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి దాదాపు 2,000 మంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకొని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనమ రామచంద్రరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ గంట వెంకటరమణారెడ్డి,కార్యదర్శి ముప్పిడి రవీందర్,వైస్ ప్రెసిడెంట్ కాటం సత్యం, రామగిరి మండల అధ్యక్షులు కొరు కొప్పుల తులసిరాం,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తోట్ల తిరుపతి యాదవ్,డిసిసి కార్యదర్శి ఎల్లె రామూర్తి,మాజీ ఎంపీటీసీ, కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ ముస్తాల శ్రీనివాస్ అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తి పారవశ్యంతో జరుపుకున్నారు.

నేడు మంథనిలో పెన్షన్ల పంపిణీ

ప్రతి ఒక్కరూ హాజరు కావాలి

సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు

వాస్తవం : రామగిరి :



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో 63 మందికి ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసిందని గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపా రు. బుధవారం ఉదయం 9:30 గంటలకు మంథనిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మంథనిలోని గంగాపూర్ రోడ్డులో ఉన్న ఆర్.ఆర్.గార్డెన్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో పెన్షన్లు మంజూరైన 63 మంది లబ్ధిదారులు సకాలంలో కార్యక్రమానికి హాజరై పెన్షన్లు అందుకోవాలని ఆమె సూచించారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కోరారు.

ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న

బిల్డర్లతో స్థానికులకు ఇబ్బందులు

సీతారాం ధూళిపాళ



వాస్తవం: రాజేంద్రనగర్

బహుళ అంతస్తుల నిర్మాణాల కోసం జరుపుతున్న పేలుళ్ల నేపథ్యంలో స్థానికులు భయాందోళనకు గురవుతూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సీతారాం ధూళిపాళ అన్నారు. మంగళవారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగ్ సర్కిల్ నెక్నాంపూర్ అలకాపూర్ రోడ్డు 13 లో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈవీపీఎల్, ల్యాంసమ్ బిల్డర్స్ భవన నిర్మాణాల కారణంగా చేపడుతున్న బ్లాస్టింగ్ ప్రాంతాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో అధికారుల నిఘా వైఫల్యం కారణంగా బిల్డర్లు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బ్లాస్టింగ్ కారణంగా చుట్టుపక్కల ప్రాంతాల వారి భవనాలకు ఎలాంటి నష్టం వాటిల్లినా బిల్డర్లే బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర గనులు, భూగర్భ శాస్త్ర విభాగం అధికారులు, సంబంధిత అధికారులు ఈ ప్రాంతంలో భద్రత ప్రమాణాలను పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుట్ట మీది నరేందర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, విఠల్, షేక్ ఆరిఫ్, మల్యాద్రి నాయుడు, విజయలక్ష్మి, రాజేంద్ర ప్రసాద్, దేవి ప్రియ, కిరణ్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

రామాలయ ఆలయంలో

సామూహిక వ్రతాలు

సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి



వాస్తవం : మాడుగుల పల్లి :

మండలంలోని ఇసుక బాయ్ గూడెం గ్రామంలో రామాలయ స్వామీ ఆలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు అత్యధికంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా యాగశాలద్వారాధోరణార్చన, తీర్థ ప్రసాద గోష్టి మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి, ధర్మకర్తలు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ జీవిత బీమా

పేదలకు ఆర్థిక భరోసా

సర్పంచ్ బొల్లం శ్రీధర్

వాస్తవం: బెజ్జంకి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుంది అని బెజ్జంకి సర్పంచ్ శ్రీధర్ స్పష్టం చేశారు. మంగళవారం బెజ్జంకి గ్రామ పంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకము సర్పంచ్ బొల్లం శ్రీధర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ హాజరై ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు మరణిస్తే వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకం ప్రారంభించారని అన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని, భూమి లేని పేదలకు కూడా వర్తిస్తుందని అన్నారు. 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న వాళ్ళు అర్హులని 5 లక్షల రూపాయలు బీమా సొమ్ము వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోనగాం రమేష్, లోనే నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కత్తి రమేష్, అధికార ప్రతినిధి జెల్ల ప్రభాకర్, బండి వేణు, సంగ రమేష్, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి పాల్గొన్నారు.



పూజా కార్యక్రమాలను నిర్వహించిన

మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్

వాస్తవం : జూబ్లీహిల్స్

కార్తీక పౌర్ణమి సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్ వారి క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం పలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పలు పూజ కార్యక్రమాలలో భాగంగా రుద్రాభిషేకం, రుద్ర హోమం, తులసి కళ్యాణం,సత్యనారాయణ స్వామి కథలలో దేదీప్య విజయ్ దంపతులు నిష్ఠగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ దేదీప్య ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే పి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకుని స్వామి వారి కృపా కటాక్షాల కు పాత్రులయ్యారు. యూసఫ్ గూడా డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డివిజన్‌కి సంబంధించిన ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

అభిమానం చాటుకున్న మైదం కోటి

చేయిపై పుట్ట మధుకర్ పేరు పచ్చబొట్టు వేయించుకుని

అభిమానాన్ని చాటుకున్న యువకుడు



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం ఆదివారంపేట గ్రామానికి చెందిన మైదం కోటి బీఆర్ఎస్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌పై తనకున్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పేరును తన చేతిపై పచ్చబొట్టుగా వేయించుకుని తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మైదం కోటి మాట్లాడుతూ.. అభిమానం అనేది మాటల్లో చెప్పేది కాదని, మనసులో నుంచి పుట్టేదని పేర్కొన్నారు. పుట్ట మధుకర్ తనకు కేవలం ఒక పేరు మాత్రమే కాదని, ఒక నమ్మకం, స్ఫూర్తి అని తెలిపారు. ఆయనపై తనకున్న అభిమానం ఎప్పటికీ తగ్గదని, పరిస్థితులు మారినా, కాలం మారినా తన అభిమానం మాత్రం మారదని అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌ను ఆయన నివాసమైన రాజగృహలో మైదం కోటి మర్యాదపూర్వకంగా కలిశారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి దీపాలు



వాస్తవం : ఆందోల్ : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆందోల్‌లోని గ్రామ గ్రామాలలో కార్తీక పౌర్ణమి పూజలను భక్తిశ్రద్ధలతో చేసు కున్నారు. ముఖ్యంగా మ హి ళలు ఉద యం నుండి తమ తమ వాకిళ్లలో కల్లాపులు చల్లి తులసి కోటకు రంగులు వేసి దీపాలు వెలిగించారు. 365 వత్తులతో కార్తిక దీపం వెలిగించి తమ తమ భక్తిని చాటుకున్నారు. దీంతో గ్రామాలలోని వాడ వాడలో కార్తీక శోభ సంతరించు కుంది. అలాగే గ్రామాలలోని ప్రజలు తమ గ్రామాల లోని దేవాలయాలలో ప్రత్యేక పూజ లు చేసి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చు పుచ్చుకున్నారు.

దళిత సర్పంచ్‌ను అవమానిస్తే సహించేది లేదు

బాధ్యులను శిక్షించకుంటే
రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతాం
కొండాపోచమ్మ ఆలయం ముందు ప్రజా సంఘాల భారీ రాస్తారోకో

వాస్తవం : జగదేవపూర్



సిద్దిపేట జిల్లా తీగుల్ నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీ కొండాపోచమ్మ దేవస్థానం 25వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలో స్థానిక దళిత సర్పంచ్ పేరును విస్మరించడాన్ని నిరసిస్తూ ఈరోజు కొండాపోచమ్మ ఆలయం ముందు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజల ఓట్లతో ఎన్నికైన దళిత సర్పంచ్‌కు కనీస గౌరవం ఇవ్వలేని పరిస్థితి రావడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని విమర్శించారు.ప్రభుత్వ దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న దేవస్థానానికి ప్రభుత్వం అధికారికంగా చైర్మన్, డైరెక్టర్లను నియమించినప్పటికీ, అదే దేవస్థానం ఉన్న గ్రామానికి ఎన్నికైన స్థానిక సర్పంచ్ పేరును వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలో చేర్చకపోవడం వెనుక ఉన్న కారణాలను ప్రజలకు వివరించాలి.ఆహ్వాన పత్రికలో స్థానిక సర్పంచ్ పేరు లేకపోవడంపై సమగ్ర విచారణ జరపాలి.ఆహ్వాన పత్రిక రూపకల్పనకు బాధ్యులైన వారిని గుర్తించి వివరణ కోరాలి.దేవస్థాన చైర్మన్, డైరెక్టర్ల బాధ్యతను సంబంధిత అధికారులు పరిశీలించాలి.దళిత ప్రజాప్రతినిధికి జరిగిన అవమానంపై బాధ్యత వహించి తగిన వివరణ ఇవ్వాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దేవాదాయ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలి.జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికా రులు ఇప్పటికైనా స్పందించాలి. ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన ఈ అంశాన్ని తేలికగా తీసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు పొన్నాల పీర్లపల్లి సర్పంచ్ ఓంప్రకాష్ కుమార్ మాదిగ సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు. మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మాసపాక యాదగిరి యం యస్ పి మండల అధ్యక్షులు జే హరిబాబు నీరుడిస్వామి మాలమానాడు రాష్ట్ర కార్యదర్శి. కొడకండ్ల నర్సింలు సామాజిక హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు.యం యస్ పి మండల ఉపాధ్యక్షులు మాచర్ల రాంచంద్రం , పైసా స్వామి,రతన్ చాట్లపల్లి ఉపసర్పంచ్ లింగారి కరుణాకర్ ప్రజాసంఘాల నాయకులుతదితరులు పాల్గొన్నారు.

లేబర్ కార్డుల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి!

మీ-సేవలోనే 90 రోజుల పని అనుభవ ధ్రువీకరణ తప్పనిసరి చేయాలి

చిలువేరు స్వామి డిమాండ్



వాస్తవం : రామగిరి:

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు నిజమైన కార్మికులకు మాత్రమే అందేలా లేబర్ కార్డుల రిజిస్ట్రేషన్ విధానంలో ప్రభుత్వం సమూల మార్పులు తీసుకురావాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి డిమాండ్ చేశారు.లేబర్ కార్డుల జారీలో అనర్హుల నమోదు, అక్రమాలను అరికట్టాలంటే దరఖాస్తు స్వీకరించే మొదటి దశలోనే కఠినమైన నిబంధనలు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యంగా మీ-సేవ కేంద్రాల్లో లేబర్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే సమయంలోనే కనీసం 90 రోజుల భవన నిర్మాణ రంగ పని అనుభవ ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా సమర్పించే విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. ప్రభుత్వం పెళ్లి కానుక, ప్రసూతి ప్రయోజనం,డెత్ క్లెయిమ్ వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా అడుగుతున్నట్లుగానే,లేబర్ కార్డు రిజిస్ట్రేషన్ సమయంలో కూడా 90 రోజుల పని అనుభవ ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేయాలని అన్నారు. అవసరమైన సర్టిఫికెట్లు లేకపోతే ఆయా క్లెయిమ్‌లను తిరస్కరిస్తున్న విధంగానే,90 రోజుల పని అనుభవ పత్రం లేని లేబర్ కార్డు దరఖాస్తును కూడా మీ-సేవ కేంద్రంలో డాక్యుమెంట్ అప్లోడ్ చేసే సమయంలోనే తిరస్కరించే విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేవలం దరఖాస్తు స్వీకరించి తర్వాత పరిశీలించడం కాకుండా, దరఖాస్తు సమర్పించే సమయంలోనే 90 రోజుల పని అనుభవ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా జతచేసేలా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు తీసుకురావాలని కోరారు.ఈ విధానం అమలైతే అనర్హుల నమోదు, లేబర్ కార్డుల దుర్వినియోగాన్ని ప్రారంభ దశలోనే అరికట్టవచ్చని,ప్రభుత్వ సంక్షేమ నిధులు నిజంగా భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకే అందుతాయని చిలువేరు స్వామి పేర్కొన్నారు.

అంధకారంలో కోమటిచేను

అడవిని తలపిస్తున్న రోడ్లు
ఉత్సవ విగ్రహాల్లా.. పాలకులు

వాస్తవం : కాసిపేట



మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం కోమటిచేను గ్రామంలో,వీధి దీపాలు లేక సాయంత్రం ఆరు దాటితే ఊరిని చీకటి కమ్మేస్తోంది. అయితే కోమటిచేను బస్టాండ్ నుంచి ఊరిలోకి రావాలంటే సుమారు 100 నుంచి 150 మీటర్ల దూరం ప్రయాణించవలసి ఉంటుంది, కోమటిచేను చుట్టుపక్కల గ్రామాలైన కనికెలపురం, పల్లంగూడ,బద్దెలగూడెం,వరిపేట, బుగ్గగూడెం నుంచి అనునిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కోమటి చేను మరియు తదితర ప్రాంతాల నుంచి ఉపాధి పనుల కొరకు అనునిత్యం మహిళలు మందమర్రి, బెల్లంపల్లి, మంచిర్యాల పట్టణాలకు వెళ్లి వస్తుంటారు. అయితే పట్టణాలకు వెళ్లి తిరుగు ప్రయాణంలో కోమటి చేను బస్టాండ్‌లో ప్రయాణికులు ఆర్టీసీ బస్సు, ఆటోలు తదితర వాహనాల నుంచి దిగి అక్కడ నుంచి తమ తమ ఊర్లకు చేరుకోవాల్సి ఉంటుంది. అయితే కోమటి చేను బస్టాండు నుంచి ఊరిలోకి రావాలి అంటే సుమారు 100 నుంచి 150 మీటర్ల దూరం నడవ వలసి ఉంటుంది. అయితే సాయంత్రం 6 దాటాక ఈ రోడ్డు నుంచి ప్రయాణికులు నడవాలి అంటే ప్రాణం అరచేతిలో పెట్టుకొని రావాల్సి వస్తుందని గ్రామ ప్రజలు ప్రయాణికులు వాపోతున్నారు. దీనికి కారణం బస్ స్టాండ్ నుంచి, ఊరిలోకి వచ్చే మార్గంలో రోడ్డుకి ఇరువైపులా దట్టమైన గడ్డి, పెద్ద పెద్ద వృక్షాలతో రోడ్డు అడవిని తలపిస్తూ ఉంటుందని, దానికి తోడు రోడ్డు పొడవున ఉన్నటువంటి ఏ ఒక్క స్తంభానికి ఉన్న లైట్లు వెలగకపోవడంతో సాయంత్రం చీకటి పడిందంటే ఆ రోడ్డుని చిమ్మ చీకట్లు కమ్ముకుంటాయని, చీకటి పడటంతో ఆ పొదలలోంచి అడవిపందులు రోడ్లమీదకి వస్తూ ఉంటాయని, అదే విధంగా కాలసర్పాలు రోడ్డుపైన అటు ఇటు తిరుగుతుంటాయని, ఇదంతా ఒక ఎత్తైతే ఆ మార్గమధ్యంలో ఉన్నటువంటి మోరీల మీద కూర్చుని గుర్తు తెలియని వ్యక్తులు మద్యం సేవిస్తుంటారని, ఆ రాత్రి సమయంలో వాటన్నిటిని దాటుకుని రావాలంటే పంచప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని రావాల్సి వస్తుందని ప్రయాణికులు, గ్రామ ప్రజలు తమ బాధని వెళ్ళచ్చుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారు ఏ మాత్రం పట్టించుకోకుండా ఉత్సవ విగ్రహాల ప్రవర్తిస్తున్నారని, రేపు ఏదైనా జరగరానిది జరిగితే దానికి గ్రామపంచాయతీ అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని,అప్పుడు చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు అవుతుందని, ఇకనైనా గ్రామపంచాయతీ పాలనాధికారులు ఈ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి రోడ్డు పొడవున ఉన్న స్తంభాలకు లైట్లు వేయించి, రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి దట్టమైన గడ్డిని పెద్ద పెద్ద చెట్లను నిర్మూలించి గ్రామ ప్రజల మరియు ప్రయాణీకుల ఇబ్బందులను తొలగించవలసిందిగా కోరుతున్నామన్నారు.



కొప్పుల ఈశ్వర్‌కు మంత్రి అడ్లూరిని విమర్శించే నైతికత లేదు

- గొల్లపల్లి మండల కాంగ్రెస్ నాయకులు



జనోదయ : ధర్మపురి : జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి,బీఆర్ఎస్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలను గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది.ఈ సందర్భంగా మంగళవారం రోజు గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపెల్లి గంగన్న ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని విమర్శించే ముందు కొప్పుల ఈశ్వర్ తన గత పాలనను,రాజకీయ వైఫల్యాలను ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలను ధర్మపురి మండలం మగ్గిడి గ్రామానికి తరలించిన ఘనత మీ గత పాలనదే కాదా? గొల్లపల్లి మండల కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలను కాపాడలేని మీరు, ఇప్పుడు గురుకులాల గురించి, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని నాయకులు ప్రశ్నించారు. రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి విద్యా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తుంటే వాటిపై విమర్శలు చేయడం మీ సంకుచిత రాజకీయ ఆలోచనలకు నిదర్శనమని మండిపడ్డారు.కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రతి పేద బిడ్డకు సమాన విద్యా అవకాశాలు కల్పించి, ఉన్నత స్థాయికి ఎదిగేలా చేయడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందితేనే సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధ్యమవుతాయని పేర్కొన్నారు. దొరల గడీల రాజకీయాలకు అలవాటుపడిన మనస్తత్వంతో, ప్రజాస్వామ్య పద్ధతిలో స్వతంత్రంగా ప్రజల కోసం పనిచేస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని విమర్శించడం తగదని నాయకులు అన్నారు.మీ రాజకీయ విధానాలు మీకు ఉండవచ్చు. కానీ ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడిపై వ్యక్తిగత, అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపెల్లి గంగన్న,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిర్రా దిలీప్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురం శెట్టి గౌతం,టౌన్ ప్రెసిడెంట్ నేరెళ్ల మహేష్, వివిధ గ్రామాల సర్పంచులు మేక స్వామి, ముల్కాల శ్రీనివాస్ శిరీష, కాసా అంజలి గంగాధర్, కాసారపు భవాని అరవింద్ గౌడ్, ముధం గౌతమిజానారెడ్డి, గంగారం, కంకనాల వసంత లక్ష్మణ్, కె.జలంధర్ ఓ.తిరుపతి,రామ్ రెడ్డి, రాజేశ్వర్, భూమ గౌడ్, జమలాకర్, సుమన్ గౌడ్, పావని దస్తగిరి, రాజం, తిరుపతి, శ్రీలత గంగా చారి, రాజశేఖర్, ఉపసర్పంచులు గురజాల బుచ్చిరెడ్డి, తిరుపతి, మాజీ సర్పంచులు సత్యనారాయణ గౌడ్, చిర్ర గంగాధర్, తిరుపతి రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి, బాబు, శంకర్, రాజారావు, రామ్మోహన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్‌లో నేరెళ్ల ఆదర్శ విద్యాలయానికి పతకాల పంట



జనోదయ : జగిత్యాల

జిల్లా స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీల్లో నేరెళ్ల ఆదర్శ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచారు. ధర్మపురిలోని బ్రాహ్మణ సంఘం ఫంక్షన్ హాల్‌లో నవంబర్ 22న నిర్వహించిన పోటీల్లో ఏకంగా 17 పతకాలు సాధించి విజయఢంకా మోగించారు. ఇందులో ఐదు బంగారు, ఐదు వెండి, ఏడు కాంస్య పతకాలు సాధించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.విద్యార్థులు సాధించిన ఈ విజయాన్ని పురస్కరించుకొని నవంబర్ 23న పాఠశాల ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పతక విజేతలను ప్రధానోపాధ్యాయులు ఒరగంటి బాబు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ఘనంగా సన్మానించి అభినందించారు.విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందించి వారి విజయానికి బాటలు వేసిన కిక్‌బాక్సింగ్ కోచ్ మామిడిపల్లి గణేష్‌ను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా సత్కరించింది. ఆయన కృషిని గుర్తిస్తూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో రూ. 5,000 నగదు పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఒరగంటి బాబు మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం సంపూర్ణ వికాసానికి దోహదపడుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో 17 పతకాలు సాధించడం పాఠశాలతో పాటు నేరెళ్ల గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దిన కోచ్ గణేష్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ తమ విద్యార్థులు సత్తా చాటాలని ఆకాంక్షించారు.విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ పిల్లల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ కోచ్ గణేష్‌ను అభినందించారు. ఒకే పోటీలో 17 పతకాలు సాధించిన విద్యార్థుల ప్రతిభ పాఠశాలలో క్రీడా స్ఫూర్తిని మరింత పెంచింది.

